::: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన ::: (13.01.2021)

01. పల్లవి : త్రివిక్రమ మూర్తియైన దేవునివలె నున్నాఁడు ।
భువి సేవించేవారిపాలి పుణ్యఫల మీతఁడు ॥ ॥ త్రివిక్రమ ॥

02. చరణం : అంచె నుదయాస్త గిరులందు నొక జంగ చాఁచి ।
వంచించక మిన్ను దాఁక వాలమెత్తి ।
ముంచి బ్రహ్మలోకము మోవఁగఁ బ్రతాపమున ।
పెంచినాఁడు తనమేను పెద్ద హనుమంతుఁడు ॥ ॥ త్రివిక్రమ ॥

03. చరణం : తిరముగ హస్తములు దిక్కులు నిండఁ బరపి ।
వరుసఁ గర్ణము లిరువంకఁ జిక్కించి ।
దుర దుర మస్తకము ధ్రువ మండలము సోఁక ।
పెరిగినాఁడిదివో పెద్ద హనుమంతుఁడు ॥ ॥ త్రివిక్రమ ॥

04. చరణం : అక్కజపు రోమము లన్నిలోకము లొరయ ।
మొక్కుచు శ్రీ వేంకటేశు మోహపు బంటై ।
పక్కన నజాండ కప్పరము నిండాఁదాను ।
పిక్కటిల్లినాఁడిదివో పెద్ద హనుమంతుఁడు ॥ ॥ త్రివిక్రమ ॥

- - -